ప్రజాశక్తి
మంగళవారం 8 నవంబర్ 2022
5
విజయనగరం

ఆలయాలు కిటకిట



కార్తీక సోమవారం, పౌర్ణమి సందర్భంగా జిల్లాలో ఆలయాలు యాత్రికులతో కిటకిటలాడాయి. నగరంలో శివాలయాలకు భారీగా తరలిరావడంతో రద్దీ కనిపించింది.
- ప్రజాశక్తి, విజయనగరంకోట

సమగ్ర శిక్ష ఎపిసిపై ఫిర్యాదులు

ప్రజాప్రతినిధుల వద్ద కెజిబివి సిబ్బంది ఆవేదన

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎపిసి స్వామినాయుడు (ఫైల్)

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లా సమగ్ర శిక్ష ఎపిసి స్వామినాయుడు వ్యవహారంపై రాష్ట్ర ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, ఎసిబి అధికారులకు ఫిర్యాదుల పర్వం కొనసాగుతోంది. ఇటీవల సమగ్ర శిక్షలో పని చేసిన గణాంక అధికారి రమణారెడ్డిని అన్యాయంగా ఎటువంటి తప్పూ లేకుండా ఎపిసి సరెండర్ చేయించారని రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మరో వైపు అక్రమంగా టెర్మినేట్ చేశారని మెంటాడ కెజిబివి ప్రిన్సిపాల్ ప్రమీలాదేవి రాష్ట్ర అధికారులకు ఫిర్యాదుచేశారు. దీంతో ఇటీవల ఎపిసిపై ఆర్‌జెడి గతనెల 26న విచారణ చేసిన విషయం తెలిసిందే. ఇవే కాకుండా కెజిబివిల పర్యటనకు వెళ్లినప్పుడు చిన్న చిన్న కారణాలు చూపి వేధిస్తున్నారని ఎమ్మెల్యేలకు అయా కెజిబివి ఉద్యోగులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఇప్పటికే మన్యం జిల్లా మాజీ, ప్రస్తుత డిప్యూటీ సిఎంలకు ఎపిసి వ్యవహార శైలిపై పలువురు ఫిర్యాదు చేయడంతో వారు ఆగ్రహంతో ఉన్నట్లు తెలిసింది. వీటితో పాటు ఇటీవల అకాలి ధనరావు అనే వ్యక్తి అక్టోబర్ 31న రాష్ట్ర విద్యా శాఖ అధికారులైన కమిషనర్, రాష్ట్ర సమగ్ర శిక్ష పీడీకి, జిల్లా కలెక్టర్‌కు, ఎసిబి డిఎస్‌పికి, డిఇఒకు, ఎస్‌పికి ఎపిసి దందాపై ఫిర్యాదు చేసినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మరోవైపు ఈనెల 6న జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా సుమారు 400 మంది కెజిబివి ఉద్యోగులతో సమావేశం నిర్వహించడంపై అయా ఉద్యోగులు ఆయన వ్యవహార శైలిపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈమేరకు ప్రజాప్రతినిధులకు కూడా ఫిర్యాదు చేశారు. ఇటీవల రెండు విడత నాడు-నేడు పనులకు సంబంధించి హెచ్‌ఎంలపై తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని ఇప్పటికీ వారంతా ఆవేదన చెందారు. ఈనేపథ్యంలోనే హెచ్‌ఎంల అసోసియేషన్ నాయకులు ఎపిసి దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి మార్పూ లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ కలుగ చేసుకొని చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

ఫిర్యాదు వచ్చింది

ఎపిసి స్వామినాయుడుపై విద్యాశాఖ వెబ్‌సైట్‌కు ఆన్‌లైన్ ఫిర్యాదు వచ్చింది. దానిని పరిశీలించాల్సి ఉంది. ఆదివారం కెజిబివి సిబ్బందితో కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశం గురించి నాకు తెలియదు.

-వెంకటేశ్వరరావు, డిఇఒ

డైలీవేజ్ పద్ధతిలో నియమించాం : ఎపిసి

ప్రజాశక్తి దినపత్రికలో సోమవారం 'సమగ్రశిక్షలో ఇష్టారాజ్యం' శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎపిసి స్వామినాయుడు స్పందించారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తనపై వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదని తెలిపారు. ఎపిసి, డిఇఒ కలెక్టర్ అనుమతితో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఉండేందుకు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా డైలీ వైజ్ పద్ధతిలో నియమించామని తెలిపారు. ఏ ఒక్క పోస్టుకు ఏడాది కాలంగా ఇంతవరకు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో గాని, కాంట్రాక్టు విధానంలో గాని భర్తీ చేయలేదని పేర్కొన్నారు. సమగ్రశిక్షకు సంబంధించిన ఏ ఫైల్ అయినా డిఇఒ అనుమతితో మాత్రమే జిల్లా కలెక్టర్ ఆమోదానికి పంపుతున్నామని పేర్కొన్నారు. కెజిబివి మెంటాడ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేసిన టి. ప్రమీలా దేవి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపడం వల్ల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. సమగ్రశిక్ష కార్యాలయంలో ఫైనాన్సు అండ్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు చేపట్టిన ఎన్.వి. రమణారెడ్డి పనుల పట్ల జాప్యం చేయడం కారణంగా ఆయనను జిల్లా కలెక్టర్ అనుమతితో మాతృ సంస్థకు సరెండర్ చేశామని తెలిపారు. కెజిబివిల బలోపేతం కోసమే తనిఖీ చేపడుతూ నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఆ కూడళ్లకు మహనీయుల పేర్లు

కొత్తగా పూలే, అంబేద్కర్ జంక్షన్లు ● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం

కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహం పక్కన, జనవరి 3న సావిత్రీభాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రకటించారు. విగ్రహం ఏర్పాటు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, దశలవారీగా పట్టణంలోని అన్ని జంక్షన్లనూ అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలెక్టరేట్ వద్ద జ్యోతిభా పూలే విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పూలే జంక్షన్‌గా, బాలాజీ జంక్షన్‌కు అంబేద్కర్ జంక్షన్‌గా నామకరణం చేస్తున్నట్లు ప్రకటించారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా, వారి త్యాగాలను ప్రజలు నిరంతరం స్మరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. పూలే జంక్షన్‌ను కూడా సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఒకవైపు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే, అభివద్ధి కార్యక్రమాలకూ తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోలగట్ల స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు రూ.200 కనక్షన్లను, రూ.6,000 కుళాయి కనక్షన్లను కూడా మంజూరు చేస్తున్నామని చెప్పారు. తమ ప్రాంతంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే, స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోలగట్ల సూచించారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, సుంకరి నారాయణస్వామి, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ విఎస్ ప్రసాద్, దూబే తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సూర్యకుమారి

స్పందనకు 175 వినతులు

ప్రజాశక్తి-విజయనగరం

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు ప్రజల నుంచి 175 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 27 డిఆర్‌డిఎకు 8 అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 120వినతులు, ఇతర సమస్యలపై మరో 20వినతులు అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. వినతులను కలెక్టర్ ఎ. సూర్య కుమారి, జెసి మయూర్ అశోక్, ఉప కలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు.

సాగు భూమిని ఆక్రమించేస్తున్నారు

- మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల దౌర్జన్యం
- నిరుపేద రైతు రాపాక అప్పలస్వామి ఆవేదన

ప్రజాశక్తి-బొబ్బిలి

ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేస్తున్న భూమికి నిరుపేద అయిన ఆయనకు ప్రభుత్వం 1994లో పట్టా ఇచ్చింది. అయితే ఆ భూమిపై ఆగ్రామ మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల కన్ను పడడంతో దురాక్రమణకు పాల్పడుతురని నిరుపేద రైతు రాపాక అప్పలస్వామి వాపోతున్నారు. తనకు న్యాయం చేయాలని సోమవారం జరిగిన స్పందనలో ఆర్‌డిఒ పి.శేష శైలజకు వినతి అందజేసి తన ఆవేదనను వెళ్లగక్కారు. బాడంగి మండలం గొల్లలపేటకు చెందిన రాపాక అప్పలస్వామి.. దత్తిరాజేరు మండలం పప్పలలింగాలవలస రెవెన్యూ సర్వే నెంబర్ 175/1లో 2.35 ఎకరాలలో 1987 నుంచి సాగుచేస్తున్నాడు. అప్పలస్వామి నిరుపేద కావడంతో 1994లో రెండు ఎకరాలకు ప్రభుత్వం పట్టా ఇచ్చింది. మిగిలిన భూమిపై మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు అడ్డదారుల్లో పట్టా చేయించుకుని తన రెండు ఎకరాల భూమిని కూడా అక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఆర్‌డిఒకు ఫిర్యాదు చేశాడు. తన భూమి ఆక్రమణను అడ్డుకుంటే దౌర్జన్యం చేస్తున్నారని, అధికారులు, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నాడు. స్పందించిన ఆర్‌డిఒ దర్యాప్తు చేస్తామని చెప్పారు.



పట్టాను చూపిస్తున్న రైతు రాపాక అప్పలస్వామి

సర్కారు వారి మద్యం పాట

మండలంలో ఆ రెండు గ్రామాలు పక్కపక్కనే ఉన్న జంట పంచాయతీలు. ఆ పంచాయతీలకు ఓ విద్యుత్తు స్తంభమే హద్దు. అటు, ఇటు రెండు వీధులు చొప్పున ఉన్నాయి. ఆ రెండు పంచాయతీలకు ఇద్దరు సర్పంచులున్నా ఒకటే గ్రామ సచివాలయం. వారి కనుసన్నల్లోనే బెల్టుషాప్ నిర్వహణకు గత నెల 30న గ్రామ తలయారీతో మద్యంపాటలో పాల్గొనాల్సిందిగా దండోరా వేసి, వేలం నిర్వహించడం గమనార్హం. ఆ రెండు పంచాయతీల ప్రథమపౌరులూ అధికార పార్టీ మద్దతుదారులే కావడం విశేషం. ఇంతకీ ఎక్కడ, ఏం జరిగింది? అంటారా..! అయితే ఈ కథనం చదవాల్సిందే.

పక్క పక్కనే ఉన్న కాశిందొరవలస, నారాయణప్పవలస

- బెల్టుషాపు కోసం వేలం
- తలయారీతో గ్రామాల్లో దండోరా
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జనం

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

అధికారంలోకి వస్తే మద్యనిషేధం చేస్తామంటూ గద్దెనెక్కిన వైసిపి సర్కారు.. తరువాత దశాలవారి మద్య నిషేధమంటూ ప్రభుత్వ మద్యం దుకాణాలను తీసుకొచ్చింది. మద్యం రేట్లు పెంచి తాగేవారిని తగ్గించేందుకేనని చెప్పుకొచ్చింది. పై రెండూ అమలు కాలేదు. ఇప్పుడు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో కొత్త చిక్కొచ్చి పడింది. గ్రామగ్రామాన బెల్టుషాపులు తెరిచేందుకు ప్రయత్నాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకు నిదర్శనంగానే కాసిందొరవలస, నారాయణప్పవలస.. జంట పంచాయతీలు కలిసి మద్యం బెల్టుషాపు నిర్వహణకు దండోరా వేయించి మరీ, వేలంపాట నిర్వహించాయి. కాసిందొరవలస గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు లక్షా 80 వేల రూపాయలకు మద్యం అమ్ముకొనేందుకు ముందుకొచ్చారు. వారికి రూ.40 వేలు లాభమిచ్చి నారాయణప్పవలసకు చెందిన మరో వ్యక్తి బెల్టుషాపును దక్కించుకున్నాడు. పాటకు సంబంధించిన మొత్తాన్ని ఈ నెల 6న పంచాయతీల పెద్దలకు అప్పగించారు. ఈ మద్యం పాట దండోరా వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. రెండు పంచాయతీల సర్పంచులు వైసిపి మద్దతుదారులే. ఇరు పంచాయతీలకు సంబంధించిన సచివాలయం గ్రామాలకు నడిబొడ్డున ఉన్నప్పటికీ ఇలాంటి అనైతిక కార్యకలాపాలు నిర్వహించేందుకు తలయారి ద్వారా దండోరా వేసి, వేలంపాట వేయడం పట్ల ఆయాగ్రామాల్లో ప్రజలు విస్తుపోతున్నారు. వెంటనే బెల్టుషాపు నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

జెంటిల్‌మేన్ ఒప్పందం

బెల్టుషాపు దక్కించుకొన్న వ్యక్తి క్వార్టర్ బాటిల్‌కి రూ.50 అదనంగా వేసుకుని విక్రయించాలి. మద్యం సీసాలు గ్రామానికి తీసుకువస్తుండగా మార్గం మధ్యలో పోలీసులకు గానీ, ఎక్సైజ్ అధికారులకు గానీ పట్టుబడితే మద్యం పాటదారే బాధ్యత వహించాలి. గ్రామంలో అమ్ముతుండగా పట్టుబడితే గ్రామపెద్దలు బాధ్యత వహించే విధంగా వేలం నిర్వహించారు.

గిరిజన వర్సిటీ రైతులకు పరిహారం చెల్లింపు

ప్రజాశక్తి-బొబ్బిలి

గిరిజన యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం చెల్లింపులు ప్రారంభించినట్లు ఆర్‌డిఒ పి.శేషశైలజ తెలిపారు. ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ కోసం 561.92 ఎకరాలు భూమి సేకరిస్తున్నామని, వీటిలో 67.30 ఎకరాల భూమి జిరాయితీ ఉందని చెప్పారు. మిగిలినది డి.భూమి, ప్రభుత్వ భూమి ఉన్నట్లు తెలిపారు. జిరాయితీ భూమికి ఎకరాకు రూ.12 లక్షలు, డి.పట్టా భూమికి మెంటాడ మండలంలో రూ.9 లక్షలు, దత్తిరాజేరు మండలంలో రూ.7.50 లక్షలు, ఆక్రమిత భూమికి రూ.3.60 లక్షలు చెల్లిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 18మంది రైతులకు రూ.60 లక్షలు చెల్లించామని, మరో రూ.23 లక్షలు చెల్లించేందుకు ప్రాసెస్ చేస్తున్నామని వెల్లడించారు.

23న పట్టభద్రుల ఓటర్ల జాబితా ప్రదర్శన

ఈ నెల 23న పట్టభద్రుల ఓట్ల నమోదు జాబితాను ప్రదర్శించనున్నట్లు ఆర్‌డిఒ శేషశైలజ చెప్పారు. నవంబర్ 7వరకు వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసి, ప్రదర్శిస్తామని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు ఈ నెల 23 నుంచి డిసెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.

క్రీడా మైదానాలు బాగుచేయాలి

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని ఆదర్శ పాఠశాల, కెజిబివి, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో క్రీడా మైదానాలను నెల రోజుల్లో బాగు చేయాలని కలెక్టర్ సూర్యకుమారి ఆదేశించారు. మైదానాల దుస్థితిపై ఇటీవల కలెక్టర్‌కు సామాజిక కార్యకర్త ఆర్.అప్పారావు వినతి అందించారు. స్పందించిన కలెక్టర్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఆటస్థలాలు తయారు చేయించాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

వైద్యులతో సమావేశమైన కేంద్ర బృందం

కేంద్ర బృందం విస్తృత పర్యటన

పిహెచ్‌సిలు, ఆరోగ్య ఉపకేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - పూసపాటిరేగ, డెంకాడ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా ఆరోగ్య సేవలు అందరికి అందాలని కామన్ రివ్యూ మిషన్ (సిఎంఆర్) కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ విజయ్‌రజానా, డాక్టర్ శ్వేతాశర్మ తెలిపారు. సోమవారం పూసపాటిరేగ మండలంలోని కుమిలి ఆరోగ్య ఉప కేంద్రంతో పాటు పూసపాటిరేగ పిహెచ్‌సిని, డెంకాడ పిహెచ్‌సిని కేంద్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాలు ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, ఇన్ పేసెంటు, అవుట్ పేసెంటు, వైద్య పరీక్షలు, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, అంటువ్యాధులు, వ్యాక్సినేషన్ తదితర కార్యక్రమాల రికార్డులను తనిఖీ చేశారు.

వారితో పాటు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఎస్‌వి రమణకుమారి, వైద్యులు డాక్టర్ రాజేష్‌వర్మ, త్రివేణి, రాజ్ కుమార్, ప్రమీలాదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-శృంగవరపుకోట

గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చెల్లించాలని ఎపి గ్రామ పంచాయతీ గ్రీన్ అంబాసిడర్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఏడు నుంచి 24 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీంతో పస్తులతో పనిచేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు చెల్లించాలని, లేకుంటే ఈ నెల 14న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం

స్పందనలో ఎస్‌పి దీపిక

ప్రజాశక్తి-విజయనగరం

స్పందన ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని ఎస్‌పి ఎం.దీపిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితులను సమస్యలు అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సూచించారు. ఈవారం 26 మంది తమ సమస్యలపై వినతులు ఇచ్చారు. ఎక్కువగా భూ ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చాయి. స్పందించిన ఎస్‌పి ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి ఏడు రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఎస్‌పి టి.త్రినాధ్, ఎస్‌సి ఎస్‌టి సెల్ డిఎస్‌పి శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, ఎస్‌బి సిఐలు రుద్రశేఖర్, జి.రాంబాబు, ఎస్‌ఐ వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్‌పి దీపిక

ఆపదలో అండగా నిలవాలి

జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ● 12 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం

అనుకోని ఆపదలు తలెత్తేవేళ ప్రజలకు అండగా నిలిచేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆపద మిత్రను ఏర్పాటు చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ప్రకృతి విపత్తులు, వైపరీత్యాలు, ఇతర ప్రమాదాలు సంభవించే సమయంలో, ఆపదమిత్రలు ప్రజలకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఆపద మిత్రలకు 12 రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక యూత్ హాస్టల్‌లో సోమవారం జెడ్‌పి ఛైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆపద సమయాల్లో తగిన చర్యలను చేపట్టడమే కాకుండా, ప్రజల్లో ధైర్యాన్ని, నింపేందుకు ప్రభుత్వం ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. అరుదైన ఈ అవకాశాన్ని ఆపదమిత్రలు సద్వినియోగం చేసుకొని ప్రజలకు అండదండలు అందించాలని కోరారు. విపత్తులు సంభవించకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడం, జరిగిన తరువాత చేపట్టాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేసే పద్ధతులు, సమాచారాన్ని ఉన్నతాధికారులకు అందించడం తదితర అంశాలను వీరికి వివరించడమే కాకుండా, ప్రాక్టికల్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ కమిషనర్ ఎన్.కృష్ణమోహన్ మాట్లాడుతూ విపత్తు వచ్చినవేళ మనల్ని మనం కాపాడుకోవడంతోపాటు, ప్రజలను రక్షించుకొనే విధానాలను ఈ ఆపదమిత్రల శిక్షణలో వివరిస్తామని తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బందాల ద్వారా, క్షేత్రస్థాయిలో కూడా వీరికి శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం వీరికి ఎంతో విలువైన సర్టిఫికేట్‌ను అందజేస్తామన్నారు. జెడ్‌పి డిప్యూటీ సిఇఒ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామ వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, హోంగార్డుల, నెహ్రూ యువకేంద్రం వలంటీర్లను ఆపదమిత్రలుగా 200 మందిని ఎంపిక చేశామన్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపకశాఖ, రెడ్‌క్రాస్, జిల్లా పంచాయితీ వనరుల కేంద్రం తదితర 15 శాఖలకు చెందిన అధికారులు వీరికి శిక్షణ ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, రవికుమార్, అధికారులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మధ్యాహ్న భోజనం పరిశీలన

ప్రజాశక్తి- మెరకముడిదాం

మండలంలోని గర్భాం, బైరిపురం ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును మండల విద్యా శాఖ అధికారి పి. రామారావు సోమవారం పరిశీలించారు. భోజనం నాణ్యత ఎలా ఉంది, ప్రభుత్వం మెనూ ప్రకారం విద్యార్థులకు అందుతుందా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులను భోజనం బాగుందా లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాడు -నేడు ద్వారా పాఠశాలలో జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్సను పరిశీలించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డి లచ్చుమునాయుడు, ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ఇంటింటి కుళాయిలకు శంకుస్థాపన

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని ఎమ్మెల్యే బడ్డుకొండ స్వాగ్రామం మోపాడలో ఆయన సోమవారం ఇంటింటి కుళాయి ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.34లక్షల అంచనాతో పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ కుళాయి నీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇంటింటి కుళాయి కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, సర్పంచ్ బడ్డుకొండ రమేష్, వైస్ సర్పంచ్ బంటుపల్లి సత్యంనాయుడు, అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వేపాడ

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 49 మంది గర్భిణులకు సోమవారం గైనకాలజిస్టు పి.మధుబాల, వైద్యులు ఎ.ధరణి, కె.రాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-వేపాడ

ఐరన్ మాత్రలు మింగిస్తున్న సర్పంచ్ వెంకటరావు

మండలంలోని సింగరాయి ప్రాథమికోన్నత పాఠశాలను సర్పంచ్ ఎం.వెంకటరావు సోమవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎఎన్ఎం వెంకటలక్ష్మి వైద్య పరీక్షలు చేసి, ఐరన్ మాత్రలు అందించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి అప్పయ్య స్వామి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఫిరోజ్, హెచ్ఎం రామకృష్ణ పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారిణికి జెడ్‌పిటిసి ప్రశంస

ప్రజాశక్తి - విజయనగరం రూరల్

విద్యార్థిని అభినందిస్తున్న జెడ్‌పిటిసి శ్రీనివాసరావు

జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన ఖోఖో క్రీడాకారిణి బొబ్బాది ఉదయశ్రీని జెడ్‌పిటిసి సభ్యులు కెల్ల శ్రీనివాసరావు సోమవారం అభినందించారు. గతనెల 29 నుంచి నవంబరు 2వ తేదీ వరకూ మహారాష్ట్ర లోని సతారా ప్రాంతంలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ఖోఖో బాలికల జట్టుకు జొన్నవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని బొబ్బాది ఉదయశ్రీ ప్రాతినిధ్యం వహించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఆమెను జెడ్‌పిటిసితో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-కొత్తవలస

వియ్యంపేట పిహెచ్‌సి పరిధిలోని అంబేద్కర్ గురుకులంలో ప్రిన్సిపల్ టి.జయశ్రీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు కేన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపిహెచ్ఇఒ గోవిందరాజులు, తిరుపతి రావు, హెచ్‌వి పద్మావతి, హెచ్ఎస్ రాము, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, స్టాఫ్ నర్స్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో డిప్లమో పూర్తిచేసిన శ్రీకాంత్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సర్టిఫికెట్ అందుకున్న కోచ్ శ్రీకాంత్

నగరంలోని బాబామెట్టకు చెందిన జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు, ప్రస్తుతం శ్రీకాకుళం ఖేల్ ఇండియా పోటీల కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న గణపతిరాజు శ్రీకాంత్ ఇటీవల పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమో ఇన్ స్పోర్ట్స్ కోచింగ్ ఇన్ అథ్లెటిక్స్ కోర్సు అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇందిరా గాంధీ టెక్నాలజికల్ అండ్ మెడికల్ సైన్స్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఆయన అందులో ఫస్ట్ డివిజన్‌తో ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్, రాష్ట్ర మంత్రులు చేతులమీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు.

రాజ్యాంగ దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పూసపాటిరేగ

అంబేద్కర్ ఇండియా మిషన్ మండల కన్వీనర్ లింగాల ఈశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బివి.రమణ మాట్లాడుతూ భారత దేశానికి దశ, దిశ చూపించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన పవిత్రమైన గ్రంథం భారత రాజ్యాంగమని అన్నారు. నవంబర్ 26న పూసపాటిరేగలో రాజ్యాంగ దినోత్సవ సభ జరుగుతోందని ఈ కార్యక్రమాన్ని మండలంలోని అంబేద్కర్ వాదులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జెర్రీ ఆదినారాయణ, దేబారికి దామోదర్, మండల కో కన్వీనర్, మండల కమిటీ సభ్యులు కార్తీక గోవింద్, బుసకల సూర్యనారాయణ, బద్ర, తెలుగు రాంబాబు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

సుడిదోమ నివారణకు తూటికాడ కషాయం

ప్రజాశక్తి-బొండపల్లి

వరిపంటలో వచ్చే సుడిదోమ నివారణకు తూటికాడ కషాయం ఎంతగానో మేలు చేస్తుందని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ రొంగలి బంగారమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని గిట్టుపల్లిలో తూటికాడ కషాయం తయారీ విధానాన్ని రైతులకు ఆమె వివరించారు. ఈ ద్రావణాన్ని వరిపంటలో పిచికారీ చేయడం ద్వారా సుడిదోమను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి రామునాయుడు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పీఠానికి విరాళం

ప్రజాశక్తి -భోగాపురం

మండలంలోని పోలిపల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు ఆయన స్వగృహంలో డెంకాడ మండలం డి.తాళ్ళవలస గ్రామంలోని నిర్మాణం అవుతున్న అయ్యప్ప స్వామి పీఠానికి రూ.30వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వామి అట్టాడ నారాయణ, అట్టాడ శ్రీను, కర్రోతు సన్యాసినాయుడు, పాండ్రకి గౌరీనాయుడు, అట్టాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ సన్యాసినాయుడు మృతి

ప్రజాశక్తి-దత్తిరాజేరు



సన్యాసినాయుడు(ఫైల్)

మండలంలోని పెదమానాపురం మాజీ సర్పంచ్ చుక్క సన్యాసినాయుడు సోమవారం మరణించారు. గత ఏడాది కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతూ విశాఖపట్నం ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన 2013 నుంచి 2018 వరకు సర్పంచ్‌గా పనిచేశారు. గతంలో ప్రజాశక్తి దినపత్రికలో విలేకరిగా పనిచేశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందరికీ చేదోడువాదోడుగా ఉండే సన్యాసినాయుడు మృతితో మానాపురంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన పార్థీవదేహాన్ని జెడ్‌పిటిసి సభ్యులు రౌతు రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ, మండల అధ్యక్షులు పెద్దింటి మోహన్‌రావు, సర్పంచు గొటివాడ దాసు, వివిధ ప్రజా సంఘాల నాయకులు సందర్శించి, నివాళులర్పించారు.

మళ్లీ భూములు కావాలంటే ఎలా?

అధికారులను నిలదీసిన రైతులు

ప్రజాశక్తి -భోగాపురం

సమావేశంలో పాల్గొన్న ఆర్‌డిఒ సూర్యకళ

తీసుకున్న భూములు సరిపోతాయన్నారు.. మరలా భూములు కావాలంటే ఎలా అని రైతులు అధికారులను నిలదీశారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించి జాతీయ రహదారిపై ఉప్పెడపేట వద్ద నుంచి విమానాశ్రయానికి వెళ్లేందుకు నిర్మించనున్న అప్రోచ్ రోడ్ కోసం భూముల రైతులతో ఆర్డీవో సూర్య కళ స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన భూమిని సేకరించేందుకు గత ఏడాది జనవరిలో నోటిఫికేషన్ జారీ చేశారు. నిపై రైతులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యర్రప్పల నారాయణ మాట్లాడుతూ గతంలో విలువైన భూములు ఇచ్చినష్ట పోయామని అన్నారు. గతంలో విమానాశ్రయానికి ఎంత నష్ట పరిహారం ఇచ్చారో దాని ప్రకారం అయితే తామంతా భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేమని అన్నారు. గతంలో విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణలో భూములకు ఆఖరిలో రైతులకు రూ.80 నుంచి 90 లక్షలు ఇచ్చారు. ఇప్పుడు ఈ భూములకు కూడా ఆ పరిహారం ఇస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధమని అన్నారు. దీనిపై ఆర్డీవో మాట్లాడుతూ ఆ చివరలో రైతులకు ఇచ్చిన పరిహారంతో తకు సంబంధం లేదని ప్రస్తుతం రూ.50 నుంచి 60 లక్షల మధ్య ఇస్తామని అన్నారు. అలా అయితే తాము భూములు ఇచ్చేది లేదని రైతులు తేల్చి చెప్పారు. అప్రోచ్ రోడ్డుకు సమాంతరంగా మరో రహదారిని నిర్మిస్తున్నారని దీనికి సంబంధించి కొలతలు కూడా వేస్తున్నారని ఆర్డీవో దృష్టికి రైతులు తీసుకువెళ్లగా దాని గురించి తమకు తెలియదని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే గడపగడపకు..

ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకుని, పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని దిబ్బగుడివలస గ్రామంలో ఎమ్మెల్యే శంబంగి పర్యటించారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 95 శాతం వరకు నెరవేర్చిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శంబంగి లక్ష్మి, వేణుగోపాలనాయుడు, జెడ్‌పిటిసి సంకిలి శాంతకుమారి, వైస్ ఎంపిపి అరసాడ శంకరావు, సర్పంచ్ చింతల రామారావు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, ఎంపిడిఒ అల్లు భాస్కరరావు, చింతల నీరజ, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు సకాలంలో అందించాలి

ప్రజాశక్తి- రేగిడి

ఇంటి బిల్లులు లబ్ధిదారులకు సకాలంలో చెల్లించాలని ఎంపిడిఒ గన్నవరపు కాశీ విశ్వనాథరావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు నిర్మించిన గృహ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది పరిశీలించి విడతల వారీగా నిబంధనలు ప్రాప్తికి బిల్లులు చెల్లించాలన్నారు. ఇల్లు నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారుల నుంచి చేతి వాటం ప్రదర్శిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జల జీవన్ మిషన్ పథకంలో మంజూరైన గ్రామాలకు ఇంటింటి కుళాయి ఏర్పాటులో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. వీరితోపాటు హౌసింగ్ ఏఈ సూర్య ప్రకాష్ రావు, ఆర్డబ్ల్యూఎస్ జెఇ శ్రీ చరణ్ ఉన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-బొబ్బిలి

నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఆ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు బి.సంతోష్, ఎల్.వాసు మాట్లాడుతూ 264 వారాలుగా ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

నేడు మండలానికి జెడ్‌పి చైర్మన్ రాక

ప్రజాశక్తి-వేపాడ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే సమావేశానికి జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరుకానున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు ఎం.జగ్గుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి

ప్రజాశక్తి- కొత్తవలస

వంటలను పరిశీలిస్తున్న కేసలి అప్పారావు

విద్యార్థులంతా తమ తల్లి దండ్రుల కన్న కలలను నెరవేర్చేందుకు ధృడ సంకల్పంతో చదవాలని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అన్నారు. సోమవారం కెజిబివిలో బాలల హక్కులు-చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయనగరం వన్‌టౌన్ పోలీసు స్టేషన్ సిఐ బి.వెంకటరావు మాట్లాడుతూ మార్కులు, ర్యాంకులు కొలమానం కాదని, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. అప్పుడే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరగలరని తెలిపారు. మొబైల్ ఫోన్, సినిమాలు, టీవీల ప్రభావం ఎక్కువగా ఉందని, వాటికి దూరంగా ఉండాలని ఆకర్షితులు కాకూడదని సూచించారు. ఎల్లప్పుడూ పాజిటివ్ థింకింగ్ చేయాలని నెగెటివ్ గా ఆలోచన చేయకుడదని తెలిపారు. ఈ వయస్సులో మంచి వ్యక్తులతో స్నేహం అలవర్చుకోవాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం పాఠశాలలో వంటలను, క్లాస్ రూములను పరిశీలించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ కె.విజయ కుమారి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బిటెక్ విద్యార్థులకు ఘన స్వాగతం

మాట్లాడుతున్న స్వసంవేద్యానంద మహరాజ్

ప్రజాశక్తి- డెంకాడ

స్థానిక ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సీనియర్లు, అధ్యాపకులు సోమవారం ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా కళాశాలలో వారం రోజుల పాటు విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని ప్లాన్ చేశారు. దీని కోసం, మొదటి సంవత్సరం విద్యార్థులందరికీ వాల్యూ ఎడ్యుకేషన్ - స్ఫూర్తిదాయకమైన డెలివరెన్స్‌పై, ప్రేరణాత్మక ప్రసంగం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలకు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి స్వసంవేద్యానంద మహరాజ్, మిన్సర్వా విద్యా సంస్థల ఫౌండర్ డివిఎస్‌రాజు, రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎస్. మోహన్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు మానవ మేధో శక్తిని సద్వినియోగం చేసుకునేందుకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వం ఒక ప్రయోగశాల అని, జీవితం ఒక ప్రయోగం అని స్వామి స్వసంవేద్యానంద మహరాజ్ అభిప్రాయపడ్డారు. డి.వి.ఎస్.రాజు విద్యార్థులను చైతన్యపరిచి నూతన యుగాన్ని సృష్టించడమే విద్యార్థుల లక్ష్యం కావాలని, తోటి జీవులను అధ్యయనం చేయడం వల్ల వ్యక్తులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవచ్చని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.వి. రఘు వంశీ, ఇండక్షన్ ప్రోగ్రామ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్, స్వేచ్ఛ వాలంటీర్లు , మొదటి సంవత్సరం విద్యార్థులు హాజరయ్యారు.

వినతులకు సత్వర పరిష్కారం

బోరుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి డి.సత్యవంతుడు

ప్రజాశక్తి-వేపాడ

సచివాలయానికి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని ఎంపిపి దొగ్గ సత్యవంతుడు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండలంలో జాకేరు సచివాలయంలో సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆరోపణలు వస్తే సహించేది లేదన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం యాత వీధిలో ఎంపిపి నిధుల నుండి బోరుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ చిన్నమ్ములు. వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, ఎంపిటిసిలు టివి రమణ, ఆకుల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి డి.వెంకటరమణ, గ్రామ నాయకులు బుద్ధ అప్పలనాయుడు, బుద్ధ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

మండలంలోని అరిగిపాలెం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రాథమిక పాఠశాలను ఎంపిపి సత్యవంతుడు పరిశీలించారు. అరిగిపాలెంలో రెండు బోర్లకు, గేయపేటలో బోరు, సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రామకోవెల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుల్ల సన్యాసిరావు, జగ్గయ్యపేట వైస్ సర్పంచ్ వంటాకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

యోగాలో 'గాయత్రి' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ నరేంద్ర

విజయనగరం : యోగా అసోసియేషన్ ఆఫ్ విజయనగరం జిల్లా ఆధ్వర్యాన జరిగిన యోగా పోటీల్లో తోటపాలెం గాయత్రి హైస్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎం.వంశీకృష్ణ;, ఎన్ .హేమనందన్, జె.రోహిత్ స్కూలు స్థాయిలో ఎంపికయ్యారు. కళాశాల స్థాయిలో రామునాయుడు, సిహెచ్ గౌరీశంకర్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎంపికయ్యారు. బాలికల విభాగంలో జె.దేవి, ఎం.చరీష్మ, ఎం.సువర్ణ, ఎంపికయ్యారు. వీరిని గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ అల్లు వెంకట నరేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్‌వి నర్సింహరావు, యోగా అధ్యాపకులు బి.సన్యాసిరావు అభినందించారు.

జెఎన్‌టియుజివిలో స్పోర్ట్స్ కౌన్సిల్

ప్రజాశక్తిగీవిజయనగరం టౌన్

జెఎన్‌టియుజివి లో కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం సోమవారం నిర్వహించారు. 15 మందితో యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటుచేసి మొదటి సమావేశాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ సమావేశాలలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాదరాజు పాల్గొని వివిధ ప్రతిపాదనలను ఆమోదించారు. అంతర కళాశాలల, అంతర విశ్వవిద్యాలయ ఆటల పోటీల నిర్వహణ నిమిత్తం సుమారు 17 లక్షల రూపాయల స్పోర్ట్స్ బడ్జెట్‌కు సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ బడ్జెట్ ను ఆటగాళ్ల దుస్తులు, రవాణా ఖర్చులు, వసతి, అట పరికరాల నిమిత్తం ఖర్చు చేయనున్నారు. విద్యార్థులకు ఆటలను తప్పనిసరి చేసే ప్రతిపాదనపై చర్చించారు. ఎక్కువమంది విద్యార్థినులు ఉన్న కళాశాలల్లో మహిళా వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని సూచించారు. జెఎన్‌టియుకె ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. శ్యామ్ కుమార్‌ను జెఎన్‌టియుజివి స్పోర్ట్స్ కౌన్సిల్ ఇన్‌ఛార్జి సెక్రటరీ గా నియమించారు.

మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం

మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ ప్రోగ్రాంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఆవశ్యకతను విద్యార్థులకు ఆయన వివరించారు. గురజాడ అప్పారావు, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ల జీవితాల నుండి ప్రేరణ పొందాలని అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. స్వామినాయుడు మాట్లాడుతూ ధడ సంకల్పం, కష్టపడే తత్త్వం, సరైన ప్రణాళిక ఉంటే జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.గురునాథ, విభాగాధిపతులు పాల్గొన్నారు.

విశాఖ క్రీడాకారులకు ఓవరాల్ ఛాంపియన్ ట్రోఫీని అందజేస్తున్న హీరో సుమన్

కరాటే ఓవరాల్ ఛాంపియన్ విశాఖ

ప్రజాశక్తి-కొత్తవలస

ఒకినావా స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన గంటా కనకరావు మెమోరియల్ కరాటే స్టేట్ ఛాంపియన్‌షిప్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖపట్నం నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయనగరం కర్నూలు నిలిచాయి. ఛాంపియన్‌షిప్‌లో 10 జిల్లాల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సినీ హీరో సుమన్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌కు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిందాల్ స్టెయిన్‌లెస్ ప్రై.లిమిటెడ్ యూనిట్ హెడ్ దినేష్ శర్మ, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, కోళ్ల రాంప్రసాద్, గోపాల్ కృష్ణ, జిందాల్ పాఠశాల హెచ్ఎం విశ్వనాథ్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్, చీఫ్ ఆర్గనైజర్ కె.సూర్యనూకరాజు , ఆర్గనైజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సచివాలయ సేవలపై కలెక్టర్ సంతృప్తి

ప్రజాశక్తి-విజయనగరం

నగరంలోని లంకాపట్నం 23వ నెంబరు వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా అక్కడి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. సచివాలయ పరిధిలో ఆరోగ్య కారక్యకర్తల పోస్టులు ఖాళీలు వున్నప్పటికీ ఆశా వర్కర్లు ఆ లోటును భర్తీచేస్తూ సేవలు అందించడంపై కలెక్టర్ ప్రశంసించారు. ఆశ కార్యకర్తలు మంచిసేవలు అందిస్తున్నారని, మరింతగా కృషిచేసి ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. గృహ నిర్మాణంపై దష్టి సారించాలని ఇంజనీరింగ్ సహాయకులను ఆదేశించారు. సఖి గ్రూపుల పనితీరుపై కూడా కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పాలు, గుడ్ల సరఫరాపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది హాజరును కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయంలో పలు ఖాళీలు వున్నట్టు గుర్తించారు. గృహనిర్మాణ శాఖ డిఇ రంగారావు, సచివాలయాల కో-ఆర్డినేటర్ హరీష్, వార్డు కార్పొరేటర్ పొట్నూరు శ్రీనివాసరావు, మేనేజర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలపై స్పందనలో ఫిర్యాదు

ప్రజాశక్తి-బొబ్బిలి

భూసమస్యలను పరిష్కరించాలని పలువురు రైతులు స్పందనలో ఆర్‌డిఒ పి.శేషశైలజకు సోమవారం ఫిర్యాదు చేశారు. తోటపల్లి కాలువకు రెండెకరాల భూమి పడినప్పటికీ ఆ భూమిని రికార్డుల నుంచి తొలగించలేదని, తనకు కొన్ని సర్వే నెంబర్లలో ఎక్కువ భూమి ఉంటే తక్కువగా ఆన్‌లైన్ లో చూపిస్తుందని రాముడువలస రైతు మరడ జయలక్ష్మి విన్నవించారు. గొర్లె సీతారాంపురం రెవెన్యూలో తన భూమి మ్యుటేషన్ కోసం ఆన్‌లైన్ చేయగా కోర్టు కేసు లేకపోయినా, ఉన్నట్లు చూపించి మ్యుటేషన్ రిజెక్ట్ చేశారని రైతు బి.వసంతలక్ష్మి అన్నారు. తన భర్త పేరిట ఉన్న డి.పట్టా భూమిని తన పేరిట బదిలీ చేసి పాస్ బుక్ ఇవ్వాలని గజపతినగరం మండలం ఎం.గుమడాం గ్రామానికి చెందిన రైతు డి.నారాయణమ్మ కోరారు. స్పందనలో సమస్యలను పరిష్కరిస్తామని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-గరివిడి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎం.దుగ్గివలసలో రూ.12లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం గడప గడపకూ వెళ్లి గత మూడేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, సేవలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అర్హత ఉండి ఇంకా ఏమైనా సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే వారంతా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, గ్రామాల అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణ, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ భాస్కర్ రావు, తహశీల్దార్ గోవిందరావు, ఇఒపిఆర్‌డి విమల కుమారి, ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, వైస్ ఎంపిపిలు గజపతి రాజు, గుడివాడ శ్రీరాములు నాయుడు, ఎఎంసి చైర్మన్ కుమార్, మాజీ ఎంపిపి కె. కృష్ణంనాయుడు దుగ్గివలస సర్పంచ్ కొత్తవలస పద్మావతి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్‌కు నియామక పత్రం

ప్రజాశక్తి- గరివిడి

చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల వైసిపి నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు మండల విప్ శ్రీనుబాబు, ఎంపిడిఒ కె. రామకృష్ణంరాజు చేతులు మీదగా ఇటకర్లపల్లి వాలంటీర్‌కు నియామక పత్రం అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా నేరుగా అందజేసే భాద్యత వాలంటీర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇటకర్లపల్లి సర్పంచ్ మీసాల వెంకటరమణ, తమ్మిన కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాతలను అభినందిస్తున్న ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు

శ్రీచైతన్య కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-విజయనగరం

శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్‌పర్సన్ ఝాన్సీలక్ష్మీభాయి జన్మదినం సందర్భంగా నగరంలోని శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి సమయానికి రక్తం అందించాలన్న మహత్తర లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రింగ్‌రోడ్డులోగల శ్రీచైతన్య పాఠశాల నుంచి పది మంది ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా రక్తదాన చేసినట్లు తెలిపారు. చైతన్య కళాశాలధ్యక్షులు శ్రీనివాసరావు నాయుడు, డీన్లు సాయి కిశోర్, సత్యనారాయణ, అప్పలనాయుడు రక్తదాన ప్రాధాన్యతను వివరించి రక్తదాతలను అభినందించారు. వైసిపి నాయకులు అవనాపు విక్రమ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రక్తదాతలను అభినందించారు.

అభ్యుదయ స్కూల్ ప్రిన్సిపల్ శారదకు డాక్టరేట్

ప్రజాశక్తి-బొబ్బిలి

డాక్టరేట్ అందుకుంటున్న శారద

పట్టణంలోని అభ్యుదయ స్కూలు ప్రిన్సిపాల్ చింత శారదకు హెచ్ఎస్ సిఎ యూనివర్సిటీ, ఎక్రిడిటెడ్ బై డే సింగ్ థియలాజికల్ యూనివర్సిటీ (యుసిఎ) డాక్టరేట్‌ను ఇచ్చాయి. విశాఖపట్నం ద్వారకానగర్‌లో గల జిల్లా గ్రంథాలయంలో హెచ్ఎస్‌సి యూనివర్శిటీ ఫౌండర్ డాక్టర్ ఆనంద్‌కుమార్, యూనివర్శిటీ ఎపి స్టేట్ ఆర్డినేటర్ డాక్టర్ జాన్‌పాల్ నుంచి సోమవారం ఆమె డాక్టరేట్ సర్టిఫకేట్‌తో పాటు మెమెంటో, గోల్డుమెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుత అందరి సహకారంతో మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు.

నేడు రామస్వామి ఆలయం మూసివేత

ప్రజాశక్తి- నెల్లిమర్ల

ఈ నెల8న చంద్ర గ్రహణం కారణంగా రామస్వామి ఆలయం మూసివేత జరుగుతుందని దేవస్థానం సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో కార్తీక పౌర్ణమి మంగళవారం చంద్ర గ్రహణం కారణంగా దేవాలయాన్ని ఉదయం 9గంటలకు మహనివేదన తర్వాత మూసివేస్తామన్నారు. తిరిగి రాత్రి 7గంటలకు దేవాలయం తెరిచి స్వామి వారి సంప్రోక్షణ కార్యక్రమం అర్చకులు నిర్వహించి దర్శనాలకు అనుమతిస్తారన్నారు. అనంతరం దేవస్థానంలో పార్వతీపురం మడక వాని వలసకు చెందిన సీతారామ భజన బృందం ఆలపాన కార్యక్రమం నిర్వహించగా వారికి ధర్మ పథం ధృవ పత్రాలను సహాయ కమిషనర్ పంపిణీ చేశారు.